తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రా॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం
03 మే 2025
పేజీలు : 08
Follow :

# వణికిస్తున్న గాలివాన..

- రెండో రోజు రాత్రి అదే బీభత్సం..
- పంటలకు తీవ్ర నష్టం..
- ఆరబోసిన ధాన్యం వరద పాలు..
- వివిధ మండలాల్లో బీభత్సం సృష్టించిన గాలివాన..

***జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లాను గాలివాన వణికిస్తోంది.. బుధవారం రాత్రి బీభత్సం సృష్టించిన గాలివాన నుండి తేరుకోకముందే వరుసగా రెండో రోజైన గురువారం రాత్రి మరోసారి భయంకరమైన గాలివాన వీచింది.. దీంతో రైతుల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది.. ఆరబోసిన ధాన్యం వరద పాలు అయ్యింది.. చెట్టు కూలి లారీపై పడింది.. విద్యుత్ స్తంభాలు నేలకూలి, విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.. జయశంకర్ జిల్లాలోని భూపాలపల్లి, మల్హర్, మహాదేవపూర్, కాటారం, గణపురం తదితర మండలాల్లో గాలివాన బీభత్సం సృష్టించి, తీరని నష్టాన్ని మిగిల్చింది..***





బుధవారం రాత్రి సృష్టించిన గాలివాన బీభత్సానికి ఇంటి రేకులు ధ్వంసం కావడం, వరి పంటలు నేలకొరగడం, మామిడికాయలు నేలరాలడం, ధాన్యపురాశులు తడిసిపోవడం, విద్యుత్ స్తంభాలు విరిగిపోయి, కరెంటు సరఫరాకు అంతరాయం ఏర్పడడం జరిగింది. ఇలాంటి నష్టాల నుండి తేరుకోక ముందే గురువారం రాత్రి కూడా భయంకరమైన గాలివాన వచ్చి బీభత్సం సృష్టించింది. దీంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మరోమారు తీరని నష్టం వాటిల్లింది. ముఖ్యంగా జిల్లాలో విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. విద్యుత్ సరఫరా లేక పలుగ్రామాల ప్రజలు కంటిమీద కునుకు లేని రాత్రులు గడుపుతున్నారు. గాలివాన బీభత్సానికి జయశంకర్ జిల్లా భూపాలపల్లి మండలం కమలాపురం గ్రామంలో పార్కింగ్ చేసిన లారీపై ఓ భారీ వృక్షం కూలడంతో లారీ ధ్వంసమైంది. గణపురం మండలంలో వరిపంటలు నేలకొరిగాయి. మామిడి తోటల్లో కాయలు నేలరాలాయి. కాటారం, మల్హర్, మహదేవపూర్ మండలాల్లో గురువారం రాత్రి గాలివాన బీభత్సం, భారీ ఈదురు గాలుల కారణంగా గ్రామాలు అస్తవ్యస్తంగా మారాయి. పలుచోట్ల విద్యుత్ స్థంబాలు విరిగిపోయాయి. మహదేవపూర్ మండల కేంద్రంలోని ఎర్ర చెరువు దగ్గర ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రంలో కురిసిన వర్షానికి వరిధాన్యం నీటిపాలైంది. వరి ధాన్యం మిగతా 7లో..



## నీట్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్..

**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** ఈ నెల 4వ తేదీ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 13 పరీక్షా కేంద్రాలు వున్నాయి. ఇందులో వరంగల్, హన్మకొండ కలుపుకొని 11, జనగాం 2 వున్నాయి. ఈ ప్రవేశ పరీక్షకు మొత్తం 5,260 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారు, ఇందులో వరంగల్, హన్మకొండ పరిధిలో 4680 మంది విద్యార్థులు పరీక్ష రాస్తుందంగా, జనగామ జిల్లాలో 580 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు, ముఖ్యంగా మిగతా 7లో..

# వివిధ దేశాల సుందరీమణుల రాక

- రామప్ప సందర్శనకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేయాలి
- 14న రామప్ప దేవాలయాన్ని సందర్శించనున్న సుందరీమణులు
- ములుఉ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**ములుగు ప్రతినిధి, మే 02(జనంసాక్షి) :** ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈనెల 14వ తేదీన ములుగు జిల్లా పర్యటన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులును ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హైదరాబాద్ లో నిర్వహించే మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈ నెల 14వ తేదీన రామప్ప సందర్శన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పి శభరిష్, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి సంబంధిత అధికారులతో సందర్శన ఏర్పాట్లు, భద్రత, పర్యటన ప్రాంతాల వద్ద ఏర్పాట్లు, తదితర అంశాలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవెంట్ మేనేజ్ మెంట్ సంస్థ షోబోట్ ప్రతినిధులు వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు సందర్శించే ప్రదేశాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పర్యటనలో భాగంగా హైదరాబాద్ నుండి రామప్ప హరిత కాకతీయ హెూటల్ కి చేరుకుంటారని, అక్కడ వారికి స్వాగతం కార్యక్రమం ఉంటుందన్నారు. వారి రాక సందర్భంగా పోలీస్ భద్రత పటిష్టంగా ఉండాలని అన్నారు. హరిత కాకతీయ నుండి రామప్ప దేవాలయానికి చేరుకుని దైవ దర్శనం చేసుకుంటారని, ఆలయం వద్ద బ్యారికేడ్ల ఏర్పాటు చేయాలని, ఆలయ విశిష్టతను తెలియజేసేందుకు గైడ్ అందుబాటులో ఉండాలన్నారు. అక్కడ ఫోటో షూట్, వాహనాల పార్కింగ్, పారిశుద్ధ్య నిర్వహణ, తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధి , పోలీస్, పర్యాటక, ఇతర అధికారులతో చర్చించారు. యునెస్కో గుర్తింపు పొందిన దేవాలయం సందర్శన అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, డిన్నర్ అనంతరం హైదరాబాద్ కు బయలుదేరుతారని అన్నారు. అలాగే మే 8వ తేది నుండి 17 వరకు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. మంగపేట మండల మల్లూరు గ్రామంలోని మిగతా 7లో..

# ఎండల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఎండల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎండలు, వడగాలులతో జరిగే ప్రమాదాల పట్ల ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. వేసవికాలంలో ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయని, అకాల వర్షాల వల్ల భూమి నుండి వేడి వస్తుందని, ఎండ తీవ్రత కూడా అధికంగా ఉంటున్నందున ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు ఆరోగ్య సంరక్షణ చర్యలు పాటించాలని సూచించారు. ఎండబారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయాల్లో ఇండ్ల నుండి బయటకు వెళ్లకుండా ఉండాలని తెలిపారు. ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల మధ్య ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావొద్దని అన్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ తగలడం, ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. వడదెబ్బకు గురైతే ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఎండల్లో చిన్నారులు, వయోవృద్ధులతో ప్రయాణం శ్రేయస్కరం కాదని ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ఇంటి నుండి బయటికి వస్తే తలకు ఎండ తగలకుండా గొడుగు, కండువా, టోపితో కవరు చేసుకోవాలని తెలిపారు. తరచుగా మంచినీళ్లు త్రాగాలని సూచించారు. వదులుగా ఉన్న కాటన్ దుస్తువులు ధరించాలని తెలిపారు. ఎండ అధికంగా ఉన్న సమయాల్లో ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని తెలిపారు. వడదెబ్బకు గురికాకుండా తరచుగా ఓ.ఆర్.ఎస్ ద్రావణం, మజ్జిగ, నిమ్మరసం తీసుకోవడం వల్ల వడదెబ్బ బారిన పడకుండా ఉండటానికి మిగతా 7లో..

# పోలీసు కుటుంబాలకు మెగా మెడికల్ క్యాంపు




- 25 డాక్టర్లతో మెగా వైద్య శిబిరం

**ఆదిలాబాద్ ప్రతినిది. (జనంసాక్షి):** ఆదిలాబాద్ జిల్లాలో జిల్లా కేంద్రంలో శుక్రవారంజిల్లా ఎస్పీ అఖిల్ మహహజన్ పోలిస్ కుటుంబసభ్యులకు మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైమెడికల్ క్యాంపు ప్రారంభించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ 24 గంటలు తమ విధులను నిర్వర్తించే పోలీసు సిబ్బంది ఆరోగ్యం పట్ల ముందస్తుగా శ్రద్ధ వహించాలన్నారు. ఈ మెడీవల్ క్యాంప్‌లో ఎటువంటి ఇబ్బం దులు కలగకుండా ఉచితంగా మేడిలైఫ్ మంచిర్యాల , రిమ్స్, శ్రీ విష్ణున్యూరో ఆదిలాబాద్ వారి సహకారంతో కార్డియాలజీ, గైనకాలజీ, పల్మనాలజీ, జనరల్ ఫిజీషియన్, జనరల్ మెడిసిన్, గైనకాలజీ, పీడి యాట్రిషన్, ఆర్థోపెడిక్ ఇలాంటి విభాగాలలో సిబ్బందికి మరియు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య సిబ్బందితో అన్ని రకాల టెస్టులను సిబ్బందికి నిర్వహించాలని సూచించారు. సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకొని ముందస్తుగా ఆలోచించి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నందుకు జిల్లా ఎస్పీకి పోలీసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డిఎస్పిలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు టి మురళి, నవీన్ కుమార్, కార్తీక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాలి దుమారంతో విద్యుత్ సరఫరాతో తీవ్ర అంతరాయం

- విద్యుత్ పునరుద్ధరించిన ట్రాన్స్కో సిబ్బంది
- మేడే రోజున సిబ్బందికి తప్పని కష్టాలు
- ప్రజలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించడంలో డిఈ ప్రత్యేక శ్రద్ధ



**ములుగు ప్రతినిధి,మే 02(జనంసాక్షి):** జిల్లాలో గాలి దుమారం విద్యుత్ సరఫరా లో తీవ్ర అంతరాయం సృష్టించింది. 24 గంటలు విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం కలగడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురైనారు. బుధవారం రాత్రి 7 గంటల ప్రాంతంలో బలమైన ఈదురుగాలులతో పాటు భా ఓరీ వర్షం రావడంతో జిల్లాలో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. విద్యుత్ సరఫరాలో ఏర్పడ్డ అంతరాయం కారణంగా ఆయా గ్రామాల ప్రజలు అంధకారంలో కాలం వెళ్లదీశారు. ములుగు జిల్లాలోని పలు మండలాలలో ఇలాంటి పరిస్థితి నెలకొనడంతో విద్యుత్ డి ఈ నాగేశ్వరరావు చొరవ చూపి బుధవారం రాత్రి నుండే సిబ్బందిని బ్రేక్ డౌన్ అయిన లైన్ల పై పంపించి విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నారు. ములుగు గోవింద రావు పేట, తాడ్వాయి, వెంకటాపూర్ తదితర మండలాలలో ఈదురు గాలులు వర్షం కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. వెంకటాపూర్ మండలంలోని పలు గ్రామాలలో సైతం విద్యుత్ బ్రేక్ డౌన్ కావడంతో సిబ్బంది రాత్రి ఒంటిగంట వరకు లైన్లో క్లియర్ చేసి కరెంటు అందేలా చర్యలు తీసుకున్నారు. ఇంత కష్టపడ్డా కూడా రాత్రిపూట కొంత టెక్నికల్ కారణంగా విద్యుత్ సరఫరా నిలబడలేదు. గురువారం ఉదయం నుండి సిబ్బంది ములుగు నుండి వెళ్తుర్లపల్లి, వెలుతుర్ల పల్లె నుండి లక్ష్మీదేవి పేట, లక్ష్మీదేవి పేట నుండి వెంకటాపూర్ వరకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. పలుచోట్ల విద్యుత్ తీగలపై కూలిన చెట్లు కారణంగా విద్యుత్ వైర్లు తెగడంతో పాటు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. గురువారం ఉదయం నుండి రంగంలో దిగిన సిబ్బంది సాయంత్రం 6 గంటల వరకు తీవ్రంగా కృషి చేసి, ఎక్కడ సమస్య ఉందో గుర్తించి మరమ్మతులు చేపట్టి ఆయా గ్రామాలకు విద్యుత్తు లైన్లు పునరుద్ధరించారు. ప్రజలకు విద్యుత్ సరఫరా నిరంతరం అందించాలని కృత నిశ్చయంతో ఉన్న ములుగు డిఈ నాగేశ్వ రరావుకు, జిల్లాలో విద్యుత్ సరఫరా లో ఎప్పుడు ఎలాంటి సమస్య ఏర్పడ్డ రాత్రనక పగలనక విద్యుత్ లైన్ల పునరుద్ధరణ చేస్తూ జిల్లా ప్రజలకు కరెంటు సమస్య లేకుండా చూస్తున్నారు. విద్యుత్ పునరుద్ధరణకు కృషి చేసినడి నాగేశ్వం రావుకు, విద్యుత్ సిబ్బందికి ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేకనే అసత్య ఆరోపణలు

- బిఆర్ఎస్ పై మండిపడ్డ కాంగ్రెస్ నాయకులు



**రామకృష్ణాపూర్, మే 02 (జనంసాక్షి) :** చెన్నూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని నాయకులు మండిపడ్డారు. రామకృష్ణాపూర్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయ కులు మాట్లాడారు. అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలను అంది ంచడానికి స్థానిక ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి కృషి చేస్తున్నారని వారన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో ఏలాంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా ఎంపిక జరుగుతుందని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి ఈ ప్రాంత నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరి ఇష్టారీతిన మాట్లాడటం హాస్యపదం అన్నారు. ఉచిత కరెంటు, తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం, 500 రూపాయలకే వంట గ్యాస్, ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రాజీవ్ యువ వికాసం కింద రుణా లు కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హితవు పలికారు. అసత్య ఆరోపణలు మాని నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టిపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, అధికార ప్రతినిధి వోడ్నాల శ్రీనివాస్, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ జంగం కళ, నాయకులు గాండ్ల సమ్మయ్య, కనకరాజు, రామకృష్ణ, బాలకృష్ణ, శ్రీనివాస్, భాస్కర్, మహిళా నాయకురాలు పుష్ప, శారద పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ కల సాకారమైంది

- నస్పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సురిమిళ్ళ వేణు




**నస్పూర్, మే 2, (జనంసాక్షి):** జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, యువజన కాంగ్రెస్,భారత జాతీయ విద్యార్థి యూనియన్ల చైర్ పర్సన్ రాహుల్ గాంధీ గత కొన్ని సంవత్సరాలుగా కులగణనపై పోరాటం చేస్తున్నా రని,ఆ పోరాట ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన కార్యక్రమాన్ని చేపడుతుందని నస్పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సురిమిళ్ళ వేణు పేర్కొన్నారు.శుక్రవారం నస్పూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో మంచి ర్యాల శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, డిసిసి అధ్యక్షురాలు సురేఖమ్మ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాత్రికేయులతో కుల గణన అంశంపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మున్సి పల్ చైర్మన్ సురిమిళ్ళ వేణు మాట్లాడారు.రాహుల్ గాంధీకల సాకారమై ందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కుల గణన పూర్తయినం దున,కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టడం కాంగ్రెస్ పార్టీ గర్వించదగ్గ విషయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఖలీద్, యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి,నాయకులులింగయ్య,భూపతి,శీను,మల్లేష్,యశోద పాల్గొన్నారు.

## బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంటును ప్రారంభించిన పట్టణ ఎస్సై



**రామకృష్ణాపూర్, మే 02 (జనంసాక్షి) :** క్యాతన్ పల్లి మున్సిపాలిటీ 14వ వార్డు పోచమ్మ బస్తీలో బస్తీ యూత్ ఆధ్వర్యంలో మేడే ను పురస్కరించుకొని బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ను స్థానిక ఎస్సై రాజశేఖర్ చేతుల మీదుగా గురువారం రాత్రి ప్రారంభించారు. అలాగే స్థానిక ఎస్ఐలను బస్తివాసులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గడ్డం విజయ రాజు, ఎల్కటూరి ప్రభాకర్, మండల శ్రీను,సప్పిడి ప్రశాంత్, టోర్నమెంట్ ఆర్గనైజర్లు మాచర్ల నాగరాజు, మాటూరు వికాస్, సలిగంటి శ్రావణ్, బస్తీ పెద్దమనుషులు శంకరన్న, రాజయ్య, గట్టయ్య, రత్నం తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి తడిసి ముద్దయిన ధాన్యం

ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్న రైతులు



**మహదేవపూర్ :మే 2(జనంసాక్షి):** మండలంలో రాత్రి కురిసిన భారీ వర్షా నికి ధాన్యం కొనుగోలు కేంద్రాలు భారీగా వరద చేరి నీరు చేరి ధాన్యము తడిసి ముద్దయింది. ఆరుగాలం చేసిన పంట చేతి కిందేముందే నీటి పాలు కావడంతో రైతులు కంటతడి పెట్టుకున్నారు. గురువారం రాత్రి ఉరుముల మెరుపులతో గాలి వాన భీభత్సముతో సుమారు దాదాపు నాలుగు గంటల పాటు ఈ దురు గాలితో కూడిన భారీ వర్షం కురియడంతో మండలంలోని పలు గ్రామాలలో వరి ధాన్యం తడిసింది. ఈదురు గాలులతో వృక్షాలు నేలకొరిగాయి. కరెంటు స్తంభాలు విరిగి పోవడంతో విద్యుత్ అంతరాయం జరిగింది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో భారీ వర్ద నీరు చేరడంతో ధాన్యం తడిసి నీటిలో మునిగాయి. దీనితో రైతులు ఆందోళన చెందుతున్నారు. చేతికిందిన పంట నీటి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నష్టంపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## జంగా కుటుంబానికి అండగా మంత్రి సీతక్క



**కొత్తగూడ మే 2 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం దుర్గారం గ్రామనికి చెందిన జంగా సంపత్, ఎల్లయ్య అన్నదమ్ముల కుమార్తెలు మౌనిక , నవ్యలు ఇటీవలె పెగడపల్లి గ్రామ సమీపంలోజరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబానికి మంత్రి సీతక్క ఆదేశాల మేరకు కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుల దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆ ఆ బాధిత కుటుంబాన్ని ఓదార్చి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళల సహకారం ఉంటుందని 50 వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, సుంకం బోయిన మొగిలి కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు. మాజీ జడ్పిటిసి పులుసం పుష్పలత శ్రీనివాస్.జాడి వెంకటేశ్వర్లు గంగారం మండల అధ్యక్షులు,బానోతు విజయ రూప్సింగ్ మాజీ ఎంపీపీ.కాడబోయిన మాజీ వైస్ ఎంపీపీ. కాంగ్రెస్ పార్టీ సీనియర్ మాజీ సర్పంచ్ వజ్జ వెంకటలక్ష్మి సురేందర్.ఇరుప రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రతినిధి వల్లపు రంజిత్ జిల్లా నాయకు లు.నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ నాయకులు సోలేం వెంకన్న మండల నాయకులు కే ఉపేంద్ర చారి మండల బ్లాక్ నాయక్.నరేష్ పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ మండల యూత్ అధ్యక్షుడిగా “చారగొండ్ల శివ”



**పాలకుర్తి, మే 02 (జనంసాక్షి):** జనగామ జిల్లా, పాలకుర్తి మండల కేంద్రా నికి చెందిన చారగొండ్ల శివ ఆర్యవైశ్య మహాసభ పాలకుర్తి మండల యూత్ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ మేరకు శుక్రవారం ఆర్యవైశ్య మహాసభ జిల్లా నాయకుల సమావేశంలో చారగొండ్ల శివను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా నూతనంగా యూత్ అధ్యక్షుడిగా ఎన్నికైన చారగొండ్ల శివ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు, నాపై నమ్మకం, విశ్వాసంతో ఈ పదవి కట్టబెట్టిన ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులకు, మండల నాయకులకు, ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

### ఫసల్ బీమా యోజన

## పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలి



**నల్లబెల్లి, మే 02 (జనంసాక్షి):** ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వినయ్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేసినట్లయితే అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు 60 % వరకు నష్టపరిహారం అందేదని తెలిపారు. వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతులను గుర్తించి వారిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారాన్ని రైతులకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చెయ్యాలన్నారు. ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టి రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి, మండల నాయకులు గుగులోత్ తిరుపతి, ఈర్ల నాగరాజు, భూక్య మైబు, కడియాల విజయ్, రమేష్, రాందాస్, సుమన్ పాల్గొన్నారు.

## పూసలకుల అధ్యక్షులుగా కోల రమేష్



**భీమదేవరపల్లి:మే 02(జనంసాక్షి) :** పూసలకుల అధ్యక్షులుగాకోల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కుల సంఘ నాయకులు తెలిపారు. మండలంలోని ములకనూరులో పూసల కులస్తుల హన్మకొండ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి సంపత్, ప్రధాన కార్యదర్శి పన్నీరు రాజశేఖర్ ఆధ్వర్యంలో కులస్తుల సంఘం ఏర్పాటు చేసిన,సమావేశంలో పూసల కులస్తులు మండల కమిటీ ఎన్నుకున్నారు.మండల అధ్యక్షునిగా కోల రమేష్,ప్రధాన కార్యదర్శి గా ముదరకోల ఐలయ్య, ఉపాధ్యక్షులు ముదరకోల సురేందర్ లతోపాటు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన టీఆర్ఎస్ నాయకులు



**కడెం:మే 2(జనంసాక్షి):** ఖానాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అజ్మీర గోవింద్ నాయక్‌ని వారి నివాసంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కోల నరేష్ శుక్రవారం రోజున మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన ఆరోగ్యం గురించి యోగాక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి గోవింద్ నాయక్ నియోజకవర్గ ప్రస్తుత అభివృద్ధి ప్రజల మంచి చెడ్డలు అడిగి తెలుసుకున్నారు. కోల నరేష్ తో గజ్జి రాములు, వంగ మహేందర్, దాడిశెట్టి శ్రీనివాస్, కుమ్మరి వినయ్ తదితరులున్నారు.

## ఎంవిటీసీలో మౌలిక వసతులు కల్పించాలి

- **టీబీజీకేఎస్ కేంద్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి**

**నస్పూర్, మే 2, (జనంసాక్షి):** శ్రీరాంపూర్ ఏరియాలోని గనుల వృత్తి శిక్షణ కేంద్రం(ఎంవిటిసి)లో సింగరేణి కార్మికులకు, కాంట్రాక్ట్ కార్మికులకు మౌలిక వసతులు కల్పించాలని టీబీజీకేఎస్ కేంద్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఎంవిటీసీలో కార్మికుల సౌకర్యార్థం ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలన్నారు.ఎంవిటీసీలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు వాష్ రూమ్,రెస్ట్ హాల్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎంవిటీసీలో క్యాంటీన్ ఏర్పాటు చేయాలన్నారు. క్లాస్ రూమ్లను ఆధునికరించి సాంకేతిక పరిజ్ఞానానికి అనుకూలంగా ప్రొజెక్టర్స్,డిజిటల్ బోర్డ్స్,ఏసీలను అమర్చాలన్నారు.అన్ని రకాల డిసిగ్నేషన్ ఉద్యోగులకు అర్థమయ్యే విధంగా రిఫ్రెషర్ ట్రైనింగ్ కొరకు అవసరమైన మెటీరియల్ ప్రతి ఒక్క ఉద్యోగికి అందించాలన్నారు.వాహనాల పార్కింగ్ కొరకు నూతన షెడ్లను ఏర్పాటు చేయాలన్నారు.సింగరేణి ఉద్యోగుల కోసం లైబ్రరీని ఏర్పాటు చేసి అన్ని రకాల సామాగ్రిని అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.

### భూ భారతి చట్టం అమలులో భాగంగా

## మండలాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**నిర్మల్‌రూరల్,మే2(జనంసాక్షి):** భూభారతి చట్టం అమలులో భాగంగా మే 5 నుంచి 20 వరకు జిల్లాలోని ఒక్కో మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు,సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్‌లతో కలిసి మంత్రి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ (ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ) నుండి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన నాలుగు మండలాల్లో ఇప్పటి వరకు 12,759 దరఖాస్తులు వచ్చాయని, రాష్ట్రవ్యాప్తంగా రాబోయే సదస్సుల్లో సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత పాటించాలని, ప్రతి దరఖాస్తును మే నెలాఖరులోపు పూర్తిగా పరిశీలి ంచి, జూన్ 2 నాటికి పరిష్కరించాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే ప్రజలకు సాయం చేసేందుకు గ్రామ స్థాయిలో హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ భూముల్లో పోజిషన్ ఉన్న నిరుపేదలకు పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. పట్టాలు ఉండి పోజిషన్ లేకపోయినా, తగిన దశల వారీగా పరిశీలన చేయాలని అన్నారు.మే 5న జరిగే నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు విస్తృత చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. పరీక్ష కేంద్రాల్లో త్రాగు నీరు, పారిశుధ్యం, మెడికల్ క్యాంపులు,విద్యుత్ సరఫరా కల్పించాలని కలెక్టర్లు,ఎస్పీలను ఆదేశించారు. ప్రశ్నా పత్రాల రక్షణ కోసం సీసీ కెమెరాలు, పోలీసు భద్రత కల్పించాలని,మధ్యాహ్నం 1.30 తర్వాత గేట్లు మూసి, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి మాత్రమే లోనికి అనుమతించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,మంజూరైన 51 వేల ఇండ్లలో 10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే మొదలయ్యాయని ,మే 10 నాటికి ఇంటి నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు.భూ సేకరణ కింద ప్రభుత్వ భూముల వివరాలను రెవెన్యూ రికార్డుల్లో అప్‌డేట్ చేయాలని,భూ సర్వే,ఆర్ఎస్ఆర్



ఎక్సెస్ సమస్యలను పరిష్కరించాల్సి ఉందని తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మాట్లాడుతూ,భూ భారతి చట్టం కింద దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలని,అధికారుల సమయాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు.నీట్ పరీక్షపై గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల సమాచారం పత్రికలు, మీడియా ద్వారా అభ్యర్థులకు తెలియజేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్, ఆర్డీఓలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి,హౌసింగ్ పిడి రాజేశ్వర్,ఏడిసర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ సుదర్శన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్లు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు నిజమైన లబ్ధిదారులకు కేటాయించాలి

- **సిపిఎం చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్**



**చెన్నారావుపేట, మే2(జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్లు నిజమైన లబ్ధిదారులకు కేటా యించాలని సిపిఎం చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్ అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లు నిజమైన లబ్ధిదారులకు కేటాయించాలన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా గ్రామాల్లోని నిరుపేదలకు ఇల్లు కట్టించి ఇవ్వాలన్నారు .పూర్తిస్థాయిలో అధికారులు సర్వే నిర్వహించి లబ్ధిదారులను గుర్తించి పార్టీల కతీ తంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.60 గజాల్లో ఇల్లు సరిపోయే పద్ధ తిలో లేదని ఒక కుటుంబంలో ముగ్గురు పిల్లలు ఉండి వారికి పెళ్లి అయి ఉంటే వారి పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. 60 గజాలలో ఇల్లు నిర్మాణం అనేది ఎత్తివే యాలని డిమాండ్ చేశారు.లేదంటే ప్రభుత్వమే రూ.5 లక్షలతో లబ్ధిదారుని కి ప్రభుత్వమే ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలని ఆయన కోరారు.

## ఉచిత అంబలి కేంద్రాలను ప్రారంభించిన మాజీ సర్పంచ్




**కడెం:మే 2(జనంసాక్షి):** కడెం మండల కేంద్రంతోపాటు మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ ఎక్స్ రోడ్ వద్ద నచ్చన్ ఎల్లాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు గంగన్న ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఉచిత అంబలి పంపిణీ కేంద్రాలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... గత ఐదు ఆరు సంవత్సరాల నుండి గంగన్న ఉచిత అంబలి పంపిణీ పెట్టడం వల్ల మండల ప్రజలు, ప్రయాణికులు అంబలి తాగి సేదదీరుతున్నారని గంగన్నాను అభినందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఏఎంసీ చైర్మన్ భూషణ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుమ్మల మల్లేష్, జిల్లా నాయకులు సతీష్ రెడ్డి, తరిశంకర్, రమేష్, రాజు, రాజేశ్వర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## కులగనన నిర్ణయం చారిత్రాత్మకం

- **మున్నూరుకాపు సంఘము మండల అధ్యక్షులు దీపక్ పటేల్**

**గణపురం, మే 02 (జనంసాక్షి):** కులగనన నిర్వహించడం చరిత్రలో మిగిలిపోయే నిర్ణయమని మున్నూరు కాపు మండల సంఘం అధ్యక్షులు పుప్పాల దీపక్ పటేల్ అన్నారు. శుక్రవారంమండల కేంద్రంలో ఆయనమాట్లాడుతూ కులగనన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నో సంవత్సరాల కలను నిజం చేసి భారతదేశ వ్యాప్తంగా కుల గనన చేయడం శుభపరిణామం అని కొనియాడారు.బీసీలు ఇకనైనా ఆర్థికంగా, రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో గండు రమేష్ పటేల్ .0 పటేల్ మండల మున్నూరుకాపు సంఘము సభ్యులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ కృషి ఫలితమేకుల గణన

**- జంగిటివిద్యనాథ్**



**బచ్చన్నపేట మే 2 (జనంసాక్షి):** దేశ వ్యాప్తంగాకుల గణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ పోరాట ఫలితమే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కుల గణన చేపటాలని నిర్ణయం తీసుకుందని జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ అన్నారు. శుక్రవారం ఆయన వీడియోతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తాజా నిర్ణయం పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దార్శనికత నెరవేరబోతుందని అన్నారు. రాహుల్ గాంధీ పార్లమెంట్‌లొ ప్రదాన ప్రతిపక్ష నేతగా బలంగా ఉన్నాడు కాబట్టే కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేయగలిగిందని దేశంలో కుల గణన ప్రక్రియను ప్రారంభించిన తోలి రాష్ట్రం తెలంగాణ అని, రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగానే రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టింది అని గుర్తు చేశారు.. సాధారణ జన గణనతో పాటుకుల వారిగా గణాంకాలను సేకరించాలనే నిర్ణయం హర్షించదగిన విషయమని అన్నారు.

## తాటికొండ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా మారపాక యాకస్వామి



**స్టేషన్ ఘన్పూర్, మే 02 (జనంసాక్షి) :** మండలంలోని తాటికొండ గ్రామ సర్దార్ సర్వాయి పాపన్న ఆటో యూనియన్ అధ్యక్షుడిగా మారపాక యాకస్వామిని ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. గురువారం తాటికొండ సర్దార్ సర్వాయి పాపన్న ఆటో యూని యన్ నూతనకమిటీని ఎన్ను కున్నారు. నూతన అధ్యక్షుడిగా మార పాక యాకస్వామి, గౌరవ అధ్యక్షుడుగా ఎండి సాజిద్, ఉపాధ్య క్షులుగా బొల్లు శ్రీనివాస్, కోశాధి కారి ఆకారపు కుమార్‌ను ఏకగ్రీవంగా తాటికొండఆటో యూనియన్ సభ్యులం దరూ ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మార పాక యాకస్వామి మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యల పరి ష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. తనను ఆటో యూనియన్ అధ్యక్షుడిగా నియమించిన ఆటో డ్రైవర్లకు, కార్మికు లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

**- అమిత్ షా వ్యాఖ్యలను ఖండించాలి**

**- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**పాలకుర్తి, మే 02 (జనంసాక్షి) :** భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ప్రజలకు, యువకులకు పిలుపునిచ్చారు. ఏఐసీసీ, పిసిసి ఆదేశాల మేరకు జై బాబు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం శుక్రవారం మండలంలోని చెన్నూరులో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ర్యాలీలో పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకొని, దేశాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం అమలుకు 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను అవమానించే విధంగా, రాజ్యాంగాన్ని కించపరిచే విధంగా కుట్రలు చేస్తూ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా "జై బాపు, జై భీమ్" కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తూ రాజ్యాంగం పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ చైతన్య పరుస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




చేతిలో గాంధీ, అంబేద్కర్ చిత్ర పటాలను పట్టుకొని పాదయాత్రలో పాల్గొన్న ప్రజలందరికీ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ లావుడియా మంజుల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, కారు బోతుల శ్రీనివాస్, మొలుగూరి యాకయ్య, నోముల సతీష్, గోనె మహేందర్ రెడ్డి, మాదాసు హరీష్ గౌడ్, గాదేపాక భాస్కర్, నారగోని ఎల్లయ్య, నలమాస రమేష్ గౌడ్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**చిట్యాల మే 2 (జనంసాక్షి):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రివర్గం దేశవ్యాప్త కులగణన చేయడం అర్షించదగ్గ విషయమని బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెం కటేష్ గౌడ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో ప్రధానమం త్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభి షేకం చేశారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ భార తీయ జనతా పార్టీ బీసీలకు రాజ్యాధికారం అందాలని , అన్ని ర ంగాల్లో ఎదగడానికి ప్రధాన మంత్రి దేశ వ్యాప్త కుల గణన చేశారని అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం బిజెపి పార్టీ అండగా ఉంటుందని కొనియాడారు . ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల జగ్గ య్య, సీనియర్ నాయకులు చెక్క నరసయ్య, గుండ సురేష్, గజనాల రవీందర్ ,ఓదెల శ్రీహరి, నల్ల శ్రీనివాసరెడ్డి,మైదం శ్రీకాంత్, అనుప మహేష్, వల్లాల ప్రవీణ్, కెంసారపు ప్రభాకర్, రావుల రాకేష్ పాల్గొన్నారు.

# బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సేవలు మరువలేనివి



**- తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్..**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనం సాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బీసీ వెల్ఫేర్ జిల్లా ఆఫీసర్ గా శైలజ అనేక సేవలు అందించారని, వారి సేవలు మరువలేనివని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ అన్నారు. మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ శైలజ ఉద్యోగ విరమణ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం శైలజ దంపతులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెల్ఫేర్ ఆఫీసర్ శైలజ ఉద్యోగ విరమణ పొందడం బాధాకరమన్నారు. 12 ఏళ్ల పాటు జిల్లాలో పనిచేయడం అభినందనీయమన్నారు, వృత్తిపరంగా ఉద్యోగ విరమణ పొందినా, ఈ జిల్లాకు తమ వంతు సేవలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తడక సుధాకర్ గౌడ్, నాయకులు గట్టు రవీందర్ గౌడ్, పెరుమాండ్ల తిరుపతి, తాళ్లపెల్లి సమ్మయ్య, ఏరుకొండ విజయ్, ఏరుకొండ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కాటారం ప్రాంతం అతలాకుతలం

**- దెబ్బతిన్న పంటలు కూలిన ఇల్లు**



**కాటారం మే 2(జనంసాక్షి):** కాటారం సబ్ డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల్లో బెస్తవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పంటలు రేకుల ఇండ్లు భారీగా నష్టం జరిగినది. సాయంత్రం 9 గంటలకు మొదలైన భారీ ఈదురు గాలులు వర్షంతో కూడిన గాలితో కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఎర్రగుంటపల్లిలో చిలువల శ్రీనివాస్ రేకుల షెడ్ పై భారీ వృక్షం విరిగిపడి రేకుల షెడ్డు పూర్తిగా కూలినది. అందులో నిద్రిస్తున్న వ్యక్తులు క్షణపాటుతో బయటికి పరిగెత్తి ప్రాణాలు కాపాడుకు న్నారు. రేకులగూడెం, గంగారం, దామరకుంట, విలా సాగర్ గ్రామపంచాయతీలో కోతకు వచ్చిన పొలాలు నీలమట్టమే వడ్లు రాలినవి , వరి వర్షానికి తడిసి ముద్ద యినది. రైతు ఆరుగాలం కష్టపడి పండించిన వరి పొ లం చివరి దశలో వర్షానికి భూమికి హత్తుకొని పోయి నది. కోసిన వరికుప్పలు తడిసి ముద్దగా మారినవి,ప్రభుత్వం కొనుగోలను వేగినపరిచి వడ్లు కొనే విధంగా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## గుండెంగ గ్రామంలో మంచినీటి కొరత



**- బిందెలతో రోడెక్కిన మహిళలు**

**మహబూబాబాద్ ప్రతినిధి, మే 2(జనంసాక్షి):** గూడూ రు మండలంలోని గుండెంగ గ్రామపంచాయతీ పరిధి లో గత నెల రోజులగా మంచినీటి సమస్య నెలకొంది గుండెగ గ్రామపంచాయతీ ప్రజలు అధికారులకు మంచి నీటి సమస్యను నెల రోజులుగా చెపుతున్న పట్టించుకోని అధికారులు మంచినీళ్లు లేక మహిళలు గ్రామపం చాయతీ ఎదురుగా ఉన్న చేతి పంపు వద్ద నిలబడి అధి,కారులపై ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది . వేసవి సీజన్‌లో తాగునీరు లేక పోవడంతో అనేక అవస్థ లు పడుతున్న ప్రజలు ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొర వ తీసుకొని గుణంగా గ్రామంలో మంచినీటి సౌకర్యా న్ని కల్పించాలని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన పోగుల సారంగపాణి



**స్టేషన్ ఘన్పూర్, మే 02 (జనంసాక్షి) :** లోని చాగల్‌లో బూర్ల కొమరయ్య మృతి చెందడం జరిగింది. విషయం తెలుసు కున్న జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, స్టేషన్ ఘనపూర్ మండల సర్పంచుల ఫోరమ్ మాజీ అధ్యక్షుడు,జనగాం జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పోగుల సారం గపాణి గ్రామానికి చేరుకుని పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులుఅర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు .ఈ కార్యక్రమంలో బూర్ల వెంకన్న, లక్ష్మీనారాయణ, నాయకులు మాది రెడ్డి రాఘవరెడ్డి, చేపూరి ప్రభాకర్, పిట్టల చంద్రమౌళి, ఐలపాక శ్రీనివాస్, మహంకాళి నాగరాజు, కులపెద్దలు పాల్గొన్నారు.

## చిల్పూర్ మండలానికి రాజయ్య చేసింది శూన్యం

**- మాజీ ఎంపిటిసి ఎన్నకూస కుమార్**



**స్టేషన్ ఘన్పూర్, మే 02 (జనంసాక్షి) :** చిల్పూర్ మండలానికి మాజీ ఎమ్మెల్యే రాజయ్య చేసిన అభివృద్ధి శూన్యం అని మాజీ ఎంపిటిసి ఎన్న కూస కుమార్ అన్నారు. మండలంలోని వెంకటాద్రిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కుమార్ మాట్లాడుతూ చిల్పూర్ మండలాన్ని తానే అభివృద్ధి చేశానని రాజయ్య చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. మండలం ఏర్పడిన నాటి నుండి ఒక్కసారి కూడా మండల సర్వసభ్య సమావేశానికివచ్చి మండలంలోని సమస్య లను విన్నపాపాన పోలేదు పైగా తానే మండ లాన్ని అభివృద్ధిచేశారని నిధులుతీ సుకొచ్చానని చెప్పు కోవడం విడ్డూరంగా ఉందని అన్నారు.మండలం ఏర్ప డి ఐదు సంవత్సరాలు దాటిన కనీసం మండల కార్యా లయాలకు స్థలాన్ని కూడా సేకరించలేదని అన్నారు. కడియం శ్రీహరి. ఎమ్మెల్యేగా ఎన్నికై సంవత్సర కాలంలో నే మండలంలో మండల కాంప్లెక్స్ గా నిర్మాణానికి స్థలం సేకరణ కోసం అధికారులతో రెండు మూడు సార్లు సమావేశాలు నిర్వహించి ఆదేశాలు ఇవ్వ డం జరిగిందని అన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడిశాల రవి,వడ్డేపల్లి పవన్,కనకంమధు, నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సోమేశ్వర ఆలయంలో వైభవంగా ఆరుద్రోత్సవం



**పాలకుర్తి, మే02 (జనంసాక్షి):** శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకొని "ఆరుద్రోత్సవం" అర్చకుల వేద మంత్రోచ్చారణల శుక్రవారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. పంచ హారతులు కుంభహారతి నక్షత్ర హారతి నాగ హారతి ఈ విధంగా విశేష గర్భాలయ దీపోత్సవంలో నిర్వహించారు. ఈ ఆరుద్రోత్సవం కార్యక్రమం భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్, మత్తగజం నాగరాజు,సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య ,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలన

**- చైర్మన్ సోమ శాంత కుమార్**



**మహా ముత్తారం మే 2(జనం సాక్షి):** కొనుగోలు కేంద్రాలలో ఉన్న వరి ధాన్యాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ సోమ శాంత కుమార్ పరిశీలి ఓంచారు. శుక్రవారం మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టం జరిగిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహా ముత్తారం ఆధ్వర్యంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు కోనంపేట, మీనాజీపేట కొనుగోలు కేంద్రాలను పిఎసిఎస్ చైర్మన్ సోమశాంతకుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదేవిధంగా వడ్లను తూర్పాల పట్టే కొత్త ప్యాడి క్లీనర్ లను కొనుగోలు కేంద్రాలకు అందించాలని అధికారులను కోరారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి, సీఈఓ మార్క శ్రీధర్, సెంటర్ ఇన్చార్జిలు శ్రీనివాస్, లక్ష్మయ్య ,రైతులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్**



**వరంగల్ ఎంజీఎం, మే 2(జనంసాక్షి):** బీసీ ఇంటిలెక్చువల్స్ ఫోరం వరంగల్ జిల్లా తరపున కోఆర్డినేటర్లు మండల పరశు రాములు మరియు ధర్మపురి రాజగోవిందు, బీసీలకు విద్య మరియు లోకల్ బాడీస్,ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలన్న డిమాండ్‌తో ఒక వినతి పత్రాన్ని, వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గంటా రవికుమార్ ఆయన నివాసంలో (శివనగర్, వరంగల్ నగరం) అందజేశారు.అదే సమయంలో, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల చేసిన బిసి క్యాస్ట్ కమ్యూనిటీ జాతి ఆధారిత గణనతో కూడిన జనగణన ప్రకటనకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రత్యేక ధన్యవాద పత్రాన్ని కూడా అందజేశారు.బీసీల సామాజిక మరియు ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకొని వారిని సమగ్ర అభివృద్ధిలో భాగస్వాములుగా మార్చే దిశగా ఇది చారిత్రక నిర్ణయమని వారు పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని బీసీ ఫోరం హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్‌పై భారతీయ జనతా పార్టీ తమ స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని మేము కోరుతున్నాము. ఈ వినతిపత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జీ. కిషన్ రెడ్డి కి నేను పంపిస్తానని" గంటా రవికుమార్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ ఫోరమ్ నాయకులు మరియు సభ్యులు పాల్గొన్నారు.

# వైకల్యం శరీరానికి మాత్రమే, మనస్సుకు కాదు

- మంత్రి దనసరి అనసూయ సీతక్క



**ములుగు ప్రతినిధి, మే 02(జనంసాక్షి) :** వైకల్యం శరీరానికి మాత్రమే, మనస్సుకు కాదని, దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయడానికే ఈ సహాయ ఉపకరణాల పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా సంక్షేమ అధికారిణి కె శిరీష అధ్యక్షతన మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని వెంకటాపూర్, గోవిందరావుపేట మండలాలకు చెందిన నలుగురు దివ్యాంగులకు బ్యాటరీ తో నడిచే ట్రై సైకిళ్లను అందించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సీతక్క మాట్లాడుతూ వైకల్యం శరీరానికి మాత్రమేనని మనస్సుకు కాదని, దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయడానికే ఈ ఉపకరణాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులు సకలాంగులకు ఏమాత్రం తీసిపోరని వారు ఇంకా విభిన్న సామర్థ్యాలను కలిగి ఉంటారని కొనియాడారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే దివ్యాంగులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో, సంక్షేమ పథకాల్లో రిజర్వేషన్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే దివ్యాంగులకు ఉపాధి కల్పించడం లో భాగంగా వారికి ఉద్యోగ అవకాశాల కొరకు ఏ ఆఫీసుల చుట్టూ తిరగకుండా నేరుగా వారికోసమే ప్రత్యేకంగా ప్రభుత్వం రూపొందించిన వెబ్ సైట్ లో వివరాలు నమోదు చేసుకుంటే వారి అర్హతలకు తగిన ఉద్యోగం లభించేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో మన ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమ కోసం వారి సాధికారతే లక్ష్యంగా వినూత్న కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందని అన్నారు. దివ్యాంగుల చేతికి ఊతకర్రలా మన ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, దివ్యాంగులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.

# వణికిస్తున్న గాలివాన..



కొట్టుకుపోయి చెరువులో కలిసింది. భారీ గాలులకు వరిపంటలు నేలవాలాయి. కళ్లాల్లో ఆరబెట్టిన వరి ధాన్యం, మిర్చి తడిసిపోయాయి. కాటారం మండలంలో ఈదురు గాలులకు పలుచోట్ల చెట్లు విరిగిపడి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎర్రగుంటపల్లిలో ఓ ఇంటిపై చెట్టు విరిగిపడింది. ప్రమాద సమయంలో ఇంట్లో వారందరు బయటకు పరుగులు తీయడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలువురి ఇళ్లపై రేకులు కూడా ఎగిరిపోయాయి. ఏది ఏమైనా వరస ఘటనలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.

# నీట్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు

మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పరీక్ష జరిగే కేంద్రాల వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని అలాగే పరీక్షా కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుంది. కావున పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ఊరేగింపులు, ర్యాలీ లు, ధర్నాలు, గుంపులు తిరగడం నిషేధించబడ్డాయని, పరీక్ష పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు

# కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరు సస్పెన్షన్

**నడికూడ, మే 2 (జనం సాక్షి):** నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుద్ర దేవేందర్ గౌడ్ పై ఇటీవల దాడి చేసిన కాంగ్రెస్ నాయకులు నాగుర్ల శ్రీనివాస్, వెంకటేష్, నాగేష్ లను పార్టీ నుంచి పరకాల శాసనసభ సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం సస్పెండ్ చేసినట్లు నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుద్ర దేవేందర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కుడ్ల మలహల్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈర్ల చిన్ని ఒక ప్రకటనలో తెలిపారు. వారు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించినట్లు ఆరోపణలు రావడంతో పాటు క్రమశిక్షణ మరచి పార్టీకి చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రవర్తించినట్లు తెలిపారు. ఈ మేరకు నర్సక్కపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు జూంక జువ్వ కుమారస్వామి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మలహల్‌రావుకు తీర్మానం కాపీని అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సక్కపల్లి గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి తలగంప రాజు, గుర్రాల సామా రెడ్డి, కోడెపాక ఐలయ్య, తలగంప రవి, తిప్పర్తి వాసుదేవరెడ్డి, తుమ్మ రమేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వివిధ దేశాల సుందరీమణుల రాక

శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి దేవాలయంలో మే 8వ తేది నుండి 17 వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పై అధికారుల తో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మే 8వ తేది నుండి 17 వరకు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, పారిశుద్ధ్యం, త్రాగునీటి ఏర్పాటు చేయాలని, పార్కింగ్ స్థలాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం కొనసాగాలన్నారు. లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, డిఎస్పి రవీందర్, సంబంధిత శాఖల అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్‌ను ఘనంగా నిర్వహించాలి

- ఊరు ఊరు నా జెండా పండుగ చేయాలి
- మండలశాఖ ఇంచార్జి గుమ్మడి సోమయ్య



**మంగపేట మే02(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ మండలశాఖ ఇంచార్జి గుమ్మడి సోమయ్య హాజరయ్యారు. రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు. బీసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు అన్ని అనుబంధ సంఘాల జిల్లా, మండల అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అవకాశం ఉందని అన్నారు. ఎండల వల్ల చర్మంపై ఎర్రటి దద్దుర్లు, పొడిబారడం లాంటి మార్పులను ప్రజలు గమనించాలని తెలిపారు. వేడి వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయక తక్షణమే సమీప ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందాలని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు 108 కు ఫోన్ చేయాలని అన్నారు. నిల్వ ఉన్న ఆహారం, వేపుళ్లు, ఆరు బయట ఆహార పదార్థాలకు దూరంగా ఉండటం మంచిదని సూచించారు. ఉపాధి హామీ పథకం పనులు కూలీలు ఉదయం 6 నుండి 11 గంటల వరకు, సాయంత్రం 4 నుండి 6 గంటలు వరకు పనులు చేయించాలని, పనులు జరుతున్న ప్రదేశాల్లో రక్షణ, జాగ్రత్తలు పాటించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలి

- మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు



**నడికూడ, మే 2 (జనంసాక్షి) :** నడికూడ మండల కేంద్రంలో అభివృద్ధిలో భాగంగా రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని నడికూడ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ని కోరారు. రోడ్డు వెడల్పులో ఇరువైపు లా ఇండ్లు కోల్పోయిన బాధితులకు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి 66 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయగా, వీరిలో పది మంది ఇండ్లు కట్టుకున్న వారికి డబ్బులు మంజూరయ్యాయన్నారు. మిగతా 55 ఇండ్లు ఆర్థిక పరిస్థితుల వల్ల నిర్మించలేదని, ఇండ్లు నిర్మించుకునే సమయంలో ఎలక్షన్ కోడ్ రావడంతో బిల్లులు మంజూరు కాలేదని తెలిపారు. ప్రభుత్వం మారడం వల్ల వాటిని నిలిపివేశారని, వెంటనే ఇందిర మ్మ ఇండ్ల జాబితాలో మొదటి విడత ఇండ్లు మంజూరు చేసి వారి ని ఆదుకోవాలని మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు కోరారు.

# ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**పరకాల, మే 2 (జనం సాక్షి):** భారతీయ జనతా పార్టీ దామెర మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు ముఖ్య అతిథులుగా హాజరై దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ లో తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ దామర మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలా భిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పావుడాల మధుకర్, నియోజకవర్గ కో కన్వీనర్ మదారపు రతన్ కుమార్, మండలప్రధాన కార్యదర్శి గన్ను సతీష్, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గంకిడి బుచ్చిరెడ్డి, బీజేవైఎం జిల్లా కోశాధికారి సూర చందర్, ఓ బి సిమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, ఓబీసీమోర్చ మండల అధ్యక్షులు పెంచల జగన్, మండల నాయకులు మెరుగు శ్రీనివాస్, బిల్లా రమణ రెడ్డి, చిలువేరు చంద్రకిరణ్, గండు ముఖేష్, సందే సారి సంతోష్ బాబు, కన్నె కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.